STR-3 TE

# అంచలంచలుగా ప్రకటన గ్రంధ వివరణ - కార్యక్రమం 3

**అనౌన్సర్:** నేడు ప్రతీ నలుగురు క్రైస్తవులలో ఒకరు క్రీస్తు తమ జీవిత కాలంలో వస్తాడని నమ్ముతున్నారు. భవిష్యత్తును గురించి ఆసక్తితో ఉన్న మనందరికీ ప్రకటన దేవుని సదేశం. క్రీస్తు చివరగా బోధించిన సంఘారోహణ, రెండవ రాకడ, అంత్య తీర్పు వంటి ముక్యమైన అంశాలతో పాటు, సాతానుకు, అంత్య క్రీస్తుకు అబద్ధపు బోడలను అనుసరించే వారికి చివరికి ఏమి జరుగుతుందో ఈ ప్రకటన గ్రంధం చెబుతుంది. మహా శ్రమల కాలంలో, అర్మగిద్ధోను యుద్ధంలో, రెండవ రాకడలో యేసు భూమికి తిరిగి వచ్చినప్పుడు, భవిష్యత్తులో ఏమి జరుగు తున్నదో యేసు ఈ గ్రంధంలో తెలియజేస్తున్నాడు. ఈ గ్రంధంలో ఆయన సహస్రాబ్ది గురించి, మానవులందరూ ఎదుర్కొను అంత్య తీర్పును గురించి, ప్రజల కొరకు చేసిన నిత్య ప్రణాలికల గురించి తెలుపుతున్నాడు.

ఈ రోజు దేవుడు మన భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేసిన విషయాల్ని మీరు అర్థం చేసుకొనేలా ప్రకటన గ్రంధంలో ఆయన చెప్పిన సంగతులను విడమరిచి వాటిలోని మర్మములను మీకు వివరించబోతున్నాము. జాస్ ఆంకెర్బర్గ్ షో లోని ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :మనమిక్కడ ప్రకటన గ్రంధాన్ని గురించి చర్చిస్తున్నాం, ఈ గ్రంధంలోని అంశాలలో మీరు అడుగుతున్న ప్రశ్నలకు జవాబులు చెబుతున్నాము. మన అతిధి డా. జిమ్మీ డెయంగ్, ఇతడు ప్రవచన పండితుడు, 1993 నుండి మధ్య ఆసియా నివసిస్తూ అప్పట్నుంచి ఇశ్రాయేలు ప్రధానులుగా పని చేసిన

వారందరితోను మాట్లాడాడు. వారందరినీ ఇంటర్వ్యూ చేసాడు. లోకంలో ఉన్న సంగతులన్నీ తెలిసినవాడు. ఆ సంగతుల్ని ప్రకటన గ్రంధంతో అన్వయిస్తున్నాడు. ఐతే నిజానికి మిమ్మల్ని మేము ప్రకటన గ్రంధంలోంచి నడిపించుకు వెళ్తున్నాము. జిమ్మీ గత రెండు వారాలు చూడని వారికోసం దీనిని క్లుప్తంగా చెప్పండి. సంఘారోహణము గురించి, యేసు రెండవ రాకడను గురించి, అంత్యతీర్పును గురించి దాని తర్వాత మహా శ్రమల గురించి మాట్లాడుకున్నాం. క్రీస్తు విరోధి లేవడం గురించి కూడా మాట్లాడ బోతున్నాం. ఆ సంగతుల్ని చెప్పండి.

డా. జిమ్మీ డేయోంగ్: మంచిది, మూడు ప్రధాన అంశాల్ని ప్రస్తావించారు. సంఘం పైకెత్తబడటం, క్రీస్తు రెండవ రాకడ, మహాశ్రమలు, మహా ధవళ సింహాసన తీర్పు. ప్రకట గ్రంధంలో జరిగే ఆ మూడు ప్రధాన సంఘటనలను ఈ మూడు స్తంభాలు సూచనప్రాయంగా తెలియజేస్తున్నాయి. మహాశ్రమలు కలగడం, నాలుగో అధ్యాయం మొదటి వచనం, తర్వాత 4:2 నుండి 19:10, 16వ అధ్యాయం, ఏడేళ్ళ మహాశ్రమలను గురించి ఇక్కడ వివరంగా చెప్పబడియున్నది. ఇక్కడ ఈ స్తంభం యేసు భూమికి తిరిగి రావడాన్ని సూచిస్తున్నది అది ప్రకటన 19: 11 నుండి తరువాతి వచనాలలో, తర్వాత 20 వ అధ్యాయం వెయ్యిసంవత్సరాలను తెలియజేస్తుంది. వెయ్యేండ్ల పరిపాలనను గురించి ఇది చెబుతున్నది. యేసు క్రీస్తు ఈ వెయ్యి సంవత్సరాల కాలంలో ఈ భూమిని పరిపాలిస్తాడు. ఐతే సాతాను బంధింపబడతాడు కనుక భూమిపైన శాంతి ఉంటుంది. ఈ చివరి స్థంభం, మూడు స్తంభాలలో చివరిది, ప్రకటన మూడు ప్రధాన సంఘటనలలోని మూడవ సంఘటనకు సూచన మహా ధవళ సంహాసన తీర్పు ప్రకటన 20:11-15. దాని తరువాత నిత్య భవిష్యత్తు, కొత్త ఆకాశం, కొత్త భూమి, నూతన యెరూషలేము.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :మంచిది, సంగ్రహంగా చెప్పారు. మొదటి అధ్యాయంలోని యేసుక్రీస్తు రూపాన్ని గురించి మాట్లాడాం. సంఘాలకు వ్రాయబడిన పత్రికలను గురించి చర్చించాం. ఇప్పుడు ప్రకటన గ్రంథంలో సంఘాలకు పత్రికలు వ్రాయబడిన తరువాత. అంశాలన్నీ పరలోకంపైన దృష్టినిలిపే స్థలానికి వస్తాం. సంఘారోహణం చేయబడి ప్రజలు పరలోకం వెళతారు. తర్వాత భూమిపై ఒక విపత్తు వస్తుంది. ఇప్పుడు ఏడు సంవత్సరాల మహాశ్రమలు ప్రకటన గ్రంథంలో చెప్పబడిన ఏడు ముద్రలతోటి ఈ శ్రమలు ప్రారంభమౌతాయి. అంత్యక్రీస్తును గురించి చర్చించిన దాన్ని మరోసారి గమనిద్దాం, మొదటి మొద్రలో అంత్యక్రీస్తు బయలుపర్చబడటం.

డా. జిమ్మీ డేయోంగ్: జాన్, అ మొదటి ముద్ర తీర్పులు, ఏడు ముద్రల తీర్పులు, మొదటి ఏడేళ్ళ తీర్పులు, మొదటి మూడున్నర ఏళ్ళలో జరుగుతాయి. సంఘారోహణము జరిగిన వెంటనే- నిజానికి, దానియేలు 9:27లో చెప్పబడినట్లు అంత్యక్రీస్తు రాజకీయ, ఆర్థిక ప్రభుత్వ నాయకుడు ఇశ్రాయేలుతో దాని శత్రు రాజ్యములతో శాంతి ఒప్పందాన్ని స్థిరపరచిన వెంటనే ఆ ఏడు సంవత్సరాల కాలం ప్రారంభమౌతుంది. ఇతనే ప్రకటన 6:1-2లో చెప్పబడిన తెల్లని గుఱ్ఱముపై వచ్చు వ్యక్తి. అంత్యక్రీస్తు  నేడు భూమిపైనే ఉన్నాడని నా నమ్మకము. ప్రస్తుతం ప్రపంచంలో జరుగుతున్న ప్రతీఒక్క సంగతి ముక్యంగా యూరోపియను యూనియను పునరుద్ధరించబడిన రోమను సామ్రాజ్యపు పోలికలు కలిగియున్న సంస్థ దేనితో అంత్యక్రీస్తు గుణలక్షణాలు కనిపిస్తున్నాయి. దీని స్థావరంగా ఉంచుకుని అతడు, మహాశ్రమల కాలపు మొదటి మూడున్నర సంవత్సరాలలో లోకాన్ని జయించడం ప్రారంభిస్తాడు. సమస్తం సిద్ధం, అంత్యక్రీస్తు ప్రత్యక్షమవబోతున్నాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :మొదటి ముద్రతో ప్రారంభించి అది అంత్యక్రీస్తు ప్రత్యక్షమవడము గురించి చెబుతున్నదని అన్నారు. అంత్యక్రీస్తు తెల్లని గుఱ్ఱంపై ఎందుకు వస్తాడు?

డా. జిమ్మీ డేయోంగ్: అంత్యక్రీస్తు తలపైన ఒక కిరీటమున్నది. చేతిలో బాణాలు లేని విల్లు. అతడు శాంతి నిబంధనను స్థిరపరుస్తాడనే సమాచారాన్ని దానియేలు 9:27 మనకు తెలుపుతున్నది. అతడు సంతకం చేయలేదు, నిబంధనను స్థిరపరచాడు, అంత్యక్రీస్తు తన స్థానంలోకి వచ్చాడు. మొదటి మూడున్నరయేండ్ల నేపద్యం గురించి, మునుపటి కార్యక్రమంలో మనం చర్చించుకున్నాం. అబద్ద సంఘుపు ప్రధాన కార్యాలయం రోము నగరంలో ఉంటుంది. ప్రకటన గ్రంధంలో 17వ అధ్యాయాన్ని చూస్తే మృగం అనే మాట మనకు కనిపిస్తుంది. ప్రకటన గ్రంధంలో అంత్యక్రీస్తుకు ఈ పేరు ఇవ్వబడింది. 17వ అధ్యాయంలో ఎనిమిది సార్లు కనబడే మృగం అబద్ధపు మతాన్ని నియంత్రిస్తాడు. అబద్ధపు బోధలతో ప్రపంచం మొత్తం తననే ఆరాధించేలా చేస్తుంటాడు. ఇలాంటి నేపద్యంలో ముద్రల తీర్పులు తెరువబడతాయి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :మంచిది, ఇది అంత్యకాలమును గురించిన సాహిత్యమే కానీ సత్యాన్ని చెబుతున్నది. దేవుడిలాంటి భాషతో ఎందుకు మాట్లాడాడు, దానిని మనమెలా అర్ధంచేసుకోవాలి?

డా. జిమ్మీ డేయోంగ్: ఆయన దానియేలు, యేహెజ్కేలు, జకర్యా మరియు ప్రకటన ఇదే విదమైన పద్దతిని ఉపయోగించుటకు కారణము ఆయన చెప్పదలచిన విషయాలను మనము పూర్తిగా అర్ధము చేసుకోలేమోనని కాబోలు. ఆయన ఒక చిహ్నాన్ని వాడాడు, కల్పనా సదలను లేక ఉదాహరణలను కాదు కచ్చితమైన సత్యాన్ని తెలిపే సూచనను వాడాడు. అందరికీ గుర్తుచేస్తున్నాను, ఒకటవ అధ్యాయంలో యేసు ఏడు నక్షత్రాలను చేతపట్టుకొని, ఏడు దీపస్తంభముల మద్య నిల్చోవడం చూశాం. ఈ అంత్యకాల విషయాలను

అర్థంచేసుకోవాలంటే దేవుని వాక్యాన్ని పదే పదే చదవాలి. ఒకటవ అధ్యాయం ఇరవైయవ వచనం చూస్తే ఆ ఏడు నక్షత్రాలు ఏడు సంఘములకు దూతలనియు, ఏడు దీపస్తంభములు ఏడు సంఘములనియు వ్రాయబడి యున్నది. ప్రకటన గ్రంథంపు లేఖనాలలోని తీర్పులను గురించి వివరిస్తున్నాప్పుడు, ఇక్కడ ఈ అంత్యకల విషయాలలో ఎలాంటి పొరపాట్లు, భేదాలు రాకుండా గూడార్థాన్ని వివరించే ఈ సూత్రం వడబడింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :సరే, లేఖనాల్లో ఎలాంటి భేదమూ లేకపోవడం నాకు నచ్చింది. కేవలం చదివితే చాలు. యేహెజ్కేలు గ్రంధాన్ని, దానియేలు గ్రంధాన్ని, జెకర్యా గ్రంధాన్ని, ప్రకటన గ్రంధాన్ని ఒకటిగా కలిపి పరిశీలిస్తే చాలు. మేము చదువుతున్న సంగతి ఇదే నని తెలుపుతూ బైబిలులోంచి అనేక నిర్వచనాలు రావడం చూడగలరు.

**డా. జిమ్మీ డేయోంగ్:** జాస్ మీరు నాలుగు ప్రధాన గ్రంధాలను మీరు ఇక్కడ ప్రస్తావించారు. భవిష్యత్తులో దేవుని ప్రణాలికను గుర్తిస్తుంటే ప్రవచనాల భావం అర్థమైపోతుంది. రెండవ పేతురు 1:20 ఏ ప్రవచనమునకు అతర్గత వివరణ ఉండదంటున్నది. గూడార్థాన్ని తెలిపే ఈ మరో సూత్రాన్ని అందరూ గుర్తించుకోవాలి. మరొకచోట ఉన్న ప్రవచంనాన్ని నిరాకరించేందుకు ఇక్కడి వచనాన్ని వాడకూడదు. అన్ని వచనాలు సరిగా ఒకదానితో ఒకటి కలవాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మంచిది, యేసు ముద్రల్ని విప్పుతున్నాడు, విప్పుతుండగా భూమిపైకి న్యాయతీర్పు వస్తున్నది. మొదట అంత్యక్రీస్తు ప్రత్యేక్షమవడం. రెండవది ఎఱ్ఱని గుఱ్ఱంపైని రౌతు, దీని భావం ఏమిటి?

**డా. జిమ్మీ డేయోంగ్:** ఎఱ్ఱని గుఱ్ఱంపైన బయలుదేరి అతడు ప్రపంచ మంతా యుద్ధాల్ని రేపుతాడు. యుద్ధాల్ని గురించిన వదతులు రేగుతాయని యేసు చెప్పిన మాటను గుర్తించుకోండి. యుద్ధాలు ఎక్కడో జరుగుతున్నాయనే సమాచారాన్ని ప్రపంచంలో నివసిస్తున్న ప్రజలందరూ వింటుంటారు. ఇటీవల నేను కొలంబసు, GA లో భోదించాను అది ఒక మిలటరీ స్థావరము. అ సమయములో ప్రపంచములో 57 ప్రాంతాలలో యుద్ధాలు జరుగుతున్నాయని చెప్పాను. కార్లిసెలు లోని యుద్ధ కళాశాలలో పట్టబద్రుడైన ఒక కలినలు నాయొద్దకు వచ్చి, "డా. డెయంగ్, నేను మీతప్పు సరిచెయ్యాలి" అంటూ, "మీరు 57 ప్రాంతాలలో యుద్ధాలు జరుగుతున్నాయని అన్నారు కానీ నేను చదివిన యుద్ధ కళాశాలలో దాదాపుగా ప్రపంచములోని 153 ప్రాంతాలలో యుద్ధాలు జరుగుతున్నాయని చెప్పారు" అన్నాడు. యూదుల దేశమైన ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా అన్ని దేశములు ఎకీభవించుచున్నాయి జాస్. అదే ఈ రెండవ ముద్ర, ఎఱ్ఱని గుఱ్ఱముపై వచ్చు వ్యక్తి ప్రపంచమంతటా యుద్ధములు కలిగించు కత్తి కలిగియున్నాడు. ఈ దెశములన్నీ ఇప్పుడు ఇశ్రాయేలుతో యుద్ధము చేయడానికి సిద్ధపడుచున్నవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మంచిది, యేహెజ్కేలు 38 గురించి చర్చించాం. దానిని క్లుప్తంగా చెప్పిముగించారు. ఇక్కడ యేహెజ్కేలు 38 లోని విషయాలు కనబడుతున్నాయి గనుక మరలా దానిని వివరించండి. ప్రకటన గ్రంధములో యేహెజ్కేలు 38 లోని విషయాలు ఎక్కడ వస్తాయని అనేకులు తెలుసుకోవాలి అనుకొంటున్నారు.

**డా. జిమ్మీ డేయోంగ్:** యేహెజ్కేలు 38 ఏడేండ్ల మహాశ్రమల ప్రారంభ కాలంలో వస్తున్నది. దానిని తరువాత వివరిస్తాను. మొదట ఇలా దేశాలు ఒకటిగా కూడుకొంటాయని ఇతర గ్రంధాలలోని ఏయే అధ్యాయాలలో

వ్రాయబడిందో చెబుతాను. దానియేలు 11:40-45 లో- ఉత్తర దేశపు రాజు ఉన్నాడు- అది నేటి సిరియా, ఇక- దక్షిణ దేశపు రాజు- ఈజిప్టు. మొదట ఈ దేశాలు రెండూ ఇశ్రాయేలు దేశంపై యుద్ధానికి వస్తాయి. ఉత్తరం నుండి, దక్షిణం నుండి, తూర్పు నుండి, పడమర నుండి కొన్ని వార్తలను వింటారని ఆ భాగం చెబుతున్నది. అది యెహెజ్కేలు 38కి తీసుకు వెళ్తున్నది. రెండవ వచనం మాగోగు వాడగు గోగును గురించి చెబుతున్నది. గోగు నాయకుడు, మగోగు ఒక ప్రాంతము. వీటన్నిటినీ వివరంగా చెప్పేందుకు మనకు సమయం చాలదు. క్లుప్తంగా, యెహెజ్కేలు తన పుస్తకం వ్రాసిన కలంలో, మగోగు అనే దేశమున్నదని అది కాస్పియను సముద్రము, నల్ల సముద్రములకు ఉత్తరముగా ఉన్నదని మాత్రం చెబుతున్నాను. అదే ఈనాటి రష్యా దేశం. రెండోవచనం మెషెకు, తుబాలును గురించి కూడా చెబుతున్నది. ఆరో వచనం గోమెరు, తోగర్మా ఇవి ఈనాడు మనం టర్కీ అని చెబుతున్న దేశంలోని బైబిలు సంభందమైన నాలుగు ప్రాంతాలు. యెహెజ్కేలు 38:5 లో పర్షియా గురించి చెప్పబడింది. 1936 వరకూ నేటి ఇరాను, ఆఫనిస్తాను, పాకిస్తాను దేశాలన్నీ పర్షియా దేశంలోని భాగాలే. తర్వాత ఇథియోపియా లేక మీబైబిలులో కూషు. అది ఇతియోఫియా, సొమాలియా, సుడాను కావచ్చు- తర్వత పూతు ఉన్నది లేక లిబియా. అదే నేటి లిబియా, 83 వ కీర్తనలో సౌదీ అరేబియా, లేబానోను జోడించబడినాయి.

నేనిప్పుడు చెప్పిన దేశాలన్నీ ఒక్కటిగా కలుసుకుంటాయి. మహాశ్రమల కాలపు మొదటి ఆరు నెలల్లో కలుసుకుంటాయి అనుకుంటాను. ఈ పని ఇశ్రాయేలు దేశం శాంతి యుతంగా జీవిస్తున్న కాలంలో జరుగుతుందని యెహెజ్కేలు 38:8 చెబుతున్నది. వారు ప్రాకారాల్లేని గ్రామాలలో జీవిస్తుంటారని అనగా సైనిక భాషలో యుద్ధాయుదాల్ని క్రింద పెట్టేశారని చెప్పాలి. దేశంలో క్షేమంగా జీవిస్తున్నారు. ఇది ఎప్పుడు జరిగింది? అంత్యక్రీస్తు శాంతిని నెలకొల్పిన తరువాత. ఇది కొద్ది కాలం మాత్రమే నిలిచే శాంతి. కానీ యూదులు తమ

మెస్సియా తిరిగి వచ్చాడని శాంతిని స్థాపించాడని నమ్ముతారు. తమ ఆయుదాల్ని వదిలేశారు. కలిసిన ఈ దేశాలు అప్పుడు దాడిచేస్తాయి. ఇది శ్రమల కాలపు మొదటి ఆరు నెలలో జరుగుతుంది.

అదేశాలన్ని తుడిచిపెట్ట బడతాయని యేహెజ్కేలు 39:2 చెబుతున్నది. దీన్ని గురించి లోతుగా ఆలోచిస్తే నేను చెప్పిన ప్రతీ దేశం, రష్యా దేశాన్ని మినహాయిస్తే మగతా వాటిలో అతి చిన్న దేశం కూడా మిగతావన్నీ ఇస్లామీయ దేశాలు. అనగా ఇస్లామీయ దేశాలన్నీ శ్రమకాలంలోని మొదటి ఆరు నెలలలో పనిచేయలేని స్థితికి వస్తాయి. ఇదే ఇక్కడ కీలకం. గమనించండి అంత్యక్రీస్తుకు మరొక భాద్యత ఉన్నది. అతడు ఇటలీలోని రోములో అబద్ధపు సంఘానికి అధిపతిగా ఉన్నాడు. అంత్యక్రీస్తు నడిపిస్తున్న అబద్ధపు సంఘముతో ఇస్లాం కలిసి ఉండలేదు. శ్రమల కాలంలోని మొదటి మూడున్నర ఏండ్లలో అబద్ధపు సంఘం పనిచెయ్యాలంటే ఇతర రాజ్యాలన్నిటినీ తొలగించాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :సరే, దానియేలు 11 దానిలోని దేశాలు, యేహెజ్కేలు 38 ఇవన్ని కలతల్ని సృష్టిస్తాయి. ఇవి ఇశ్రాయేలు పైకి లేస్తాయి, దేవుడు ఇశ్రాయేలును కాపాడతాడు. ఈ సైన్యాలు సమాయుత్తమై ఆ తరువాత జరిగే యుద్ధాల ఫలితాలను మూడవ ముద్ర తెలియజేస్తున్నట్లుగా ఉన్నది. ఎందుకంటే మూడవ ముద్ర ప్రపంచంలోకి కరువును తెస్తుంది. యుద్ధంలో ఆహార నిలువలు తరిగిపోతాయి, అది ప్రపంచ మంతటా ఆకలి భాదలను కలుగజేస్తుంది.

**డా. జిమ్మీ డేయోంగ్:** చూడండి, WHO, ప్రపంచ ఆరోగ్య సమాక్య, ప్రపంచ జనాభాలో సగం మంది చాలినంత ఆహారం లేక, ఈ రాత్రి అర్ధాకలితో పడుకుంటున్నారని చెబుతున్నది. ప్రతీ ఏడు సెకనులకు ఒక బిడ్డ కరువుతో చనిపోతున్నారని చెప్తున్నారు. మనం నేడు ఎలాంటి స్థితిలో ఉన్నామో గుర్తించాలి. ధనవంతులైన

అమెరికా వాసులకు ప్రజలు ఆకలితో చనిపోవడం అర్ధం కావడం లేదు. ఇదే నేడు జరుగుతున్నది. తర్వాత నాల్గవ ముద్ర- ఇదే మారణం: ప్రపంచ జనాభాలో నాలుగవ వంతు- ప్రపంచ జనాభాలో ఆరు బిలియనులు ప్రజలు- అది ఒకటిన్నర బిలియనులు, యుద్ధాల వలన మరణిస్తారు. దాని తరువాత క్రీస్తును విశ్వసించిన వారందరూ హతసాక్షులవుతారు. ఇప్పుడు సంఘం, క్రైస్తవులు పైకెత్తబడతారు. ఐతే ఆ సమయములో మనం మునుపు చెప్పుకున్న ఇద్దరు సాక్షులు లోకంలో సాక్ష్యమిస్థారు. లోకంలో ఉన్న పలువురు ప్రజలు, యూదులు, అన్యులు కూడా, క్రీస్తును అంగీకరిస్తారు పలువురు మృగంయొక్క ముద్రను దరించనందున హతసాక్షులవుతారు. ఆ తరువాత పరలోక రాజ్యంలో, ఇక్కడ భూలోకంలో పర్యావరణ తీర్పు ప్రారంభమౌతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :మంచిది, ఆ అంశాన్ని మొదట చిన్న విరామం తీసుకొని చర్చించు కుందాం. ఎందుకంటే ఇప్పుడు మహాశ్రమల మద్య భాగానికి వస్తున్నాము. అంత్యక్రీస్తు గురించి మాట్లాడబోతున్నాము. ఈ ప్రపంచ నాయకుడు ఇశ్రాయేలు దేశంలోనికి వెళ్లి, దేవాలయంలోనికి వెళ్లి నమ్మలేని కొన్ని సంగతులను అక్కడ ప్రకటిస్తాడు. అసంగతుల్ని విరామం తర్వాత వచ్చి మాట్లాడుకుందాం చూస్తూనే ఉండండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :మంచిది, మేము తిరిగి వచ్చాం. ప్రియులారా! దేవుడు మనకు ప్రకటన నిచ్చాడు. చరిత్ర నడుస్తుండగా మనం ఎక్కడున్నామో తెలుసుకోడానికి ఆయన దానిని క్రైస్తవులకు ఇచ్చాడు. సంఘారోహణము తర్వాత దేవుడీ భూగ్రహాన్ని ఏమిచేయబోతున్నాడనే అంశాన్ని గురించి చర్చిస్తున్నాము ఈ ముద్రల తీర్పులను గురించి మాట్లాడుకున్నాము. ఆ చర్చను ముగిద్దాం, ఆ తర్వాత అంత్యక్రీస్తు యెరూషలేము

దేవాలయం లోకి వెళ్లడాన్ని గమనిద్దాం. పర్యావరణ తార్పులను గురించి కూడా మాట్లాడబోతున్నాం. ఆ తర్వాత దేవుడు చెప్పిన కొన్ని అద్భుతమైన అంశాలు, ఐతే ఇశ్రాయేలును దీన్లోకి ఎందుకు తెస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు. ఇశ్రాయేలుకు దీనికి సంభందమేమిటి? ప్రపంచ దేశాలన్ని కలుసుకుని ఇశ్రాయేలు పైన ఎందుకు దాడిచేస్తాయి?

డా. జిమ్మీ డేయోంగ్: చూడండి, దేవుడు యూదులకు ఒక వాగ్దానం చేసాడు. నిజానికి నాలుగు వాగ్దానాలు చేశాడు; అబ్రహాము నిబంధన, భూమి నిబంధన, దావీదు నిబంధన, కొత్త నిబంధన , యూదుల పట్ల పూర్తి చేయాల్సిన ప్రణాళిక ఆయన కున్నది. మాట తప్పని నమ్మకస్తుడైన దేవుడు, యూదా ప్రజలకు కొన్ని వాగ్దానాలనిచ్చాడు. ఆ వాగ్దానాలు తప్పక నెరవేరాలి. ఉదాహరణకు, భూమి నిబంధన ఈ భూమి నిబంధన అనగా యూదులకు ఇప్పుడున్న భూమికంటే పదిరెట్లు అధిక భూమి లభిస్తుందని వాగ్దానం. అనగా ఈజిప్టులో సగం, మొత్తం ఇశ్రాయేలు, మొత్తం లెబనాను, మొత్తం సిరియా, మొత్తం యోర్దాను, ఇరాకులో ముప్పావు భాగం, మొత్తం కువైటు, సౌదీ అరేబియాలో ముప్పావు భాగం.

దీన్ని పరిశీలించి చూడండి, యూదా ప్రజలకు దేవుడు దీన్నిస్థానని చెప్పాడు. ఈ పరిస్థితిని బట్టి మనం ఈ కార్యక్రమంలో మాట్లాడుకున్న అన్ని దేశాలు ఒకటిగా యూదులపై ఎందుకు యుద్ధం చేయదలచారో మీరు అర్థం చేసుకోగలరు. వారు దేవునిచే ఎన్నుకో బడ్డారు. ఆయన వారికి ఈ దేశాన్నే కాదు, రాజ్యాన్నే ఇస్తానని చెప్పాడు. ఆ రాజ్యం యేసుక్రీస్తు ఈ లోకానికి తిరిగి వచ్చిన తరువాతనే లభిస్తుంది. అందుకే ఇన్ని తీర్పులు జరుగుతున్నాయి. ఈ అన్యుల రాజ్య పరిపాలన మోకాళ్ళపైకి కూలిపోవాలి. యేసు క్రీస్తు తండ్రి యగు దేవుడు యూదా ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేరక ముందే ఈ అన్యుల అధికారం నశించాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :మంచిది ప్రజలలో ఇలాంటి సంగతులు జరుగుతుంటాయి అంతేకాక ఆత్మసంభంద యుద్ధం కూడా జరుగుతుంది. ప్రకటన గ్రంథంలో మీరు ముందుకూ వెనక్కూ వెళ్తున్నారు. దీనిలోని ఈ ఆత్మ సంభంద యుద్ధాన్ని గురించి, భూమిపైన సంఘటనల గురించి చెప్పండి.

డా. జిమ్మీ డేయోంగ్: గుర్తించుకోండి, మహాశ్రమ కాలం లోని మొదటి మూడున్నర సంవత్సరాల నేపద్యం అబద్ధపు సంఘమని మొదటే చెప్పాను. వేశ్య అని బైబిలులో చెప్పబడినది. ప్రకటన గ్రంథంలో ఈ మాట వ్రాయబడి యున్నది. 17వ అధ్యాయం ఐదవ వచనములో బాబులోను గురించి వ్రాయబడి, వేశ్యలకు ఇది తల్లి అని యున్నది. ఇక్కడ వేశ్య అన్న పదము అంత్యకాల విషయాలలో వ్రాయబడింది. క్రీస్తును, ప్రభువుగా రక్షకునిగా అంగీకరించిన మనం ఆయనకు వధువులం. మనం యేసుక్రీస్తును పెండ్లాడతాం. వివాహ మంటపానికి వచ్చే పురుషుని ఎరుగని పవిత్రమైన కన్యకకు వ్యతిరక పదం ఏమిటి? ఇదిగో, ఆ పదమే వేశ్య, వ్యభిచారి, కన్యత్వాన్ని కోల్పోయిన అపవిత్రురాలు. 17 వ అధ్యాయములో ఈ పదం అబద్ధపు సంఘానికి సూచన.

అంత్యక్రీస్తు అధికారానికి రావడంలో పునరుద్ధరింపబడిన రోముకు ప్రధాన పాత్ర. ఏడు తలలు, పది కొమ్ములుగల మృగాన్ని యోహాను చూసాడని పదిహేడవ అధ్యాయం, మూడవ వచనం చెబుతున్నది. పది తలలు పునరుద్ధరించబడిన రోమా సామ్రాజ్యము. ఈ సంగతి 17:12లో వ్రాయబడినది. ఏడు తలలు ఆ స్త్రీ కూర్చున్న ఏడు కొండలని తొమ్మిదవ వచనం తెలియజేస్తున్నది. ఈ గ్రంధాన్ని యోహాను క్రీ. శ. 95లో వ్రాస్తూ రోమును గురించి చెబుతున్నాడు. కనుక అంత్యకలంలో సంఘారోహణము జరిగిన మొదటి మూడున్నర సంవత్సరాల కాలంలో అబద్ధపు సంఘం రోములో ప్రధాన కార్యాలయాన్ని స్థాపిస్తుంది.

ఈ మూడున్నర యేండ్ల చివరన, పునరుద్ధరించబడిన రోము సామ్రాజ్యం పైకిలేస్తుంది. ఇది 16వ వచనం. వారు ఆ అబద్ధపు సంఘాన్ని నాశనం చేస్తారు, 17:17లో ఆసక్తికరమైన సూత్రం ఉన్నది. ప్రపంచ నాయకులు దేవుని సంకల్పం నెరవేర్చేలా దేవుడు వారికి బుద్ధి పుట్టిస్తాడు. అబద్ధపు సంఘం ఇప్పుడు నాశనమౌతుంది.

రోమును ప్రధాన కార్యాలయంగా చేసుకున్న అంత్యక్రీస్తు అక్కడనుండి యెరూషలేము నగరంలోకి వస్తాడు. యెరూషలేము నగరంలో పురద్ధరించబడిన దేవాలయంలోకి వెళతాడు. యెరూషలేములోని దేవాలయపు కొండపై అది యున్నది. దానియేలు 9:27 లో బైబిలు చెబుతున్నట్లుగా నాశనకరమైన హేయవస్తువు ప్రవేశించును. దానినే యేసు మత్తయి 24:15 లో "ప్రవక్తయైన దానియేలుద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధస్థలమందు నిలుచుట మీరు చూడగానే యూదాయలో ఉండువారు కొండలకు పారిపోవలెను" అని దృవీకరించుచున్నాడు. రెండవ థెస్సలొనిక 2:4, అంత్యక్రీస్తు దేవాలయములోకి వచ్చి తానే దేవుడనని ప్రకటిస్తాడని చెబుతున్నది. యెషయా 14 లో లూసిఫరు సాతానుగా మారినప్పుడు "యెరూషలేములో నన్ను ఆరధిస్థారని" అన్నాడు అదే జరుగుతున్నది.

కనుక ఈ లేఖనాలన్ని, ప్రకటన 11:1 చెబుతున్నట్లుగా మహాశ్రమల కాలం మధ్యలో ఒక దేవాలయ ముంటున్నదాని అంత్యక్రీస్తు రానైయున్నయెరూషలేములోని  ఆ దేవాలయపు కొండపై నున్న దేవాలయము దానికొరకు సిద్ధము చేయబడుతుందని, సిద్ధబాటు ప్రారంభమైనదని తెలియజేస్తున్నాయి. అప్పుడు ఈ అంత్యక్రీస్తు తన ప్రతిమను దేవాలయపు అతిపరిశుద్ధ స్థలములో ప్రతిష్టించుటకు అబద్ధ ప్రవక్తకు అనుమతి నిచ్చును అతడు ఆ ప్రతిమ కదిలి మాట్లాడగలుగునట్లుగా చేయును. ఇది ప్రకటన 13:12 వచనములలో ఉన్నది. అద్భుతాలు , ఆశ్చర్య కార్యాలు, సూచక క్రియలు ఇవే ఈ అబద్ధపు సంఘము మరియు అంత్యక్రీస్తు ఆరాధనలోని ముఖ్యాంశములు. అయితే అప్పుడు ఇవన్నీ జరగడాన్ని క్రీస్తు గమనిస్తాడు. అయితే అంత్యక్రీస్తు

యెరూషలేమును విడిచి ప్రపంచ మంతటికొరకు మరొక ప్రాంతములో రాజకీయ, ఆర్ధిక, ప్రభుత్వ వ్యవహారాల కేంద్రాన్ని నెలకొల్పుతాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :సరే, అతడు రోమునుండి యెరూషలేముకు వస్తారు ఆ తర్వాత కధను గమనిద్దాం.

**డా. జిమ్మీ డేయోంగ్:** అతడు ప్రస్తుతం మనకు తెలిసిన ఇరాక్కు వెళ్తాడు. అక్షరాలా బాబులోను అనబడే మహానగరానికి వెళ్తాడు. 18వ అధ్యాయం ఈ అధ్యాయంలో బాబులోను పదం మూడుసార్లు వాడబడింది. నగరం ఆరుసార్లు, మహా అనే పదం ఎనిమిదిసార్లు వ్రాయబడింది.18వ అధ్యాయం మహాబాబులోను నగరం గురించి తెలియజేస్తుంది. ఇది అంతర్జాతియ్య రాజకీయ, ఆర్ధిక, ప్రభుత్వ వ్యవహారాల కేంద్రంగా మారుతుంది. దీనిని అంత్యక్రీస్తు అధికారిగా నడిపిస్తాడు. మహాశ్రమల కాలంలోని చివరి మూడున్నర ఏండ్లలో ఇది పనిచేస్తుంది, క్రీస్తు భూమికి రావడానికి కొంచం ముందుగా.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మంచిది,మహా భూకంపంతో ముగిసే ముద్రల తీర్పులను గమనిస్తే ఆ కొద్ది కాలంలోని ముద్రల తీర్పులో ఎంత మంది భూగ్రహంపై ప్రాణాలు కోల్పోతారో లక్కలను గమనించారా.

**డా. జిమ్మీ డేయోంగ్:** ఆ మొదటి మూడున్నర సంవత్సరాలలో భూమిపై నివసించే వారిలో పావుభాగం మరణిస్తారు. పావుభాగం అంటే నేటి మన జనాభా ప్రకారం ఒకటిన్నర బిలియనులు. చివరి మూడున్నర సంవత్సరాలలో ఒక్క భూర తీర్పులో మరొక మూడవ భాగం హతులౌతారు. అనగా అదనంగా మరొక ఒకటిన్నర బిలియను. అనగా భూగ్రహంపై తీర్పుకాలపు భయంకర దినాల్లో, భూమిపైని ప్రజల్లో సగంమంది చనిపోతారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :సరే, శ్రమ కాలపు మధ్యభాగానికి వస్తున్నాము. శ్రమ కాలపు మధ్యభాగంలో భూరల తీర్పులు వస్తాయి. ఈ పర్యావరణ తీర్పులు భూమిపై జరుగుతాయి. అవి మనము నమ్మలేనటువంటి తీర్పులు. కనుక ప్రియులారా దీన్ని తప్పక చూడండి. గ్రహాంతర వాసుల దాడిని గురించి కూడా చెప్పబోతున్నాము. భూగ్రహంపైన జరిగే ఈ సంఘటనను గురించి ప్రకటన గ్రంధంవివరంగా తెలుపుతున్నది. దీన్ని తప్పక చూడాలని కోరుతున్నాను. దీన్ని చూశారంటే, ఇది మీకు ఎప్పటికీ గుర్తుంటుంది.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకోండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org